## నేటి రాశి ఫలాలు

మేషం: చేపట్టిన వ్యవహారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల ప్రవర్తన వలన మానసికంగా సమస్యలు కలుగుతాయి. సంతాన ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. ఆర్థికంగా స్థిరత్వం ఉండదు. వృత్తి ఉద్యోగ విషయంలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: సోదరులతో స్థిరాస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. ధనాదాయ మార్గాలు పెరుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయగలుగుతారు. దూరప్రాంత బంధు మిత్రుల నుండి శుభవార్తలు అందుతాయి. వ్యాపార వ్యవహారాలలో భాగస్థులతో సమస్యలను సర్దుబాటు చేసుకుంటారు.

మిధునం: అవసరానికి చేతిలో డబ్బు నిల్వ ఉండదు. చేపట్టిన పనులలో ఎంత కష్టపడినా ఫలితం అంతంత మాత్రంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలలో జీవిత భాగస్వామి సలహాతో ముందుకు సాగడం మంచిది. వృత్తి వ్యాపారాల్లో స్వల్ప లాభాలు అందుకుంటారు. ఉద్యోగ విషయంలో తొందరపాటు మంచిది కాదు.

కర్కాటకం: ముఖ్యమైన వ్యవహారాలలో కీలక నిర్ణయాలు తీసుకుని లాభాలు అందుకుంటారు. దూర ప్రయాణాలు కలసివస్తాయి. నిరుద్యోగులు చాలాకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు అందుకుంటారు. చేపట్టిన పనులు అప్రయత్నంగా పూర్తవుతాయి. వృత్తి ఉద్యోగాలలో మీ పనితీరుతో అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు.

సింహం: ముఖ్యమైన పనులు వ్యయ ప్రయాసలతో కానీ పూర్తికావు. ఆర్థిక పరంగా ఒత్తిడి పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. కుటుంబ సభ్యులతో అకారణ వివాదాలు కలుగుతాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

కన్య: ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో ఉన్నత హోదాలు పొందుతారు. చేపట్టిన పనులలో జాప్యం కలిగిన సకాలంలో పూర్తిచేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటారు. నూతన వ్యాపారాలు ప్రారంభించి లాభాలు అందుకుంటారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

తుల: వృత్తి ఉద్యోగాలలో అధికారుల ఆదరణ పెరుగుతుంది. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రయాణాలలో తొందరపాటు మంచిది కాదు. నిరుద్యోగులకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. వ్యాపారాలలో అంచనాలను అందుకుంటారు. ఆర్థిక అనుకూలత కలుగుతుంది.

వృశ్చికం: కుటుంబ పెద్దల ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. దైవసేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి, ఉద్యోగములు అంతంత మాత్రంగా సాగుతాయి. వ్యాపార వ్యవహారాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ధనపరంగా ఒడిదుడుకులు ఉంటాయి. పనులు సకాలంలో పూర్తి కావు.

ధనస్సు: వాహన ప్రయాణ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. అకారణంగా ఇతరులతో వివాదాలు కలుగుతాయి. ఋణ సమస్యలు బాధిస్తాయి. ఉద్యోగస్తులకు ఆకస్మిక స్థానచలన సూచనలు ఉన్నవి. సంతాన విద్యా విషయంలో దృష్టి సారించడం మంచిది. చేపట్టిన పనులలో ఆటంకాలుంటాయి.

మకరం: కుటుంబ సభ్యుల సహాయంతో కొన్ని పనులు పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక ఋణాల వ్యవహారాలలో సన్నిహితుల సహాయం అందుతుంది. వృత్తివ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగమున అదనపు పనిభారం నుండి ఉపశమనం పొందుతారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

కుంభం: సంతాన ఉద్యోగ వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలు అనుకూలంగా సాగుతాయి. కుటుంబ సభ్యులతో మనస్పర్థలు సద్దుమణుగుతాయి. విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తారు. ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది. వివాహాది శుభకార్యాలకు ఆహ్వానాలు అందుతాయి.

మీనం: ఇతరులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో స్వల్ప ఇబ్బందులు ఉంటాయి. వ్యాపార పరంగా ఒత్తిడి తప్పదు. కుటుంబ పెద్దల సలహాతో నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలు కొంత అనుకూలంగా సాగుతాయి. నూతన ఋణ యత్నాలు చేస్తారు.



# దేవాదుల పంపులు 24 గంటలు పనిచేస్తాయి

హైదరాబాద్, జూలై 21 దేవాదుల ఎత్తిపోతల పథకంపై మంత్రుల బృం దం ఇటీవల నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రభుత్వం క్రమంగా అమలు చేస్తోందని నీటిపారుదల, పౌర సరఫ రాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం నుంచి దేవాదుల ప్రాజెక్టులోని తొమ్మిది పంపింగ్ స్టేషన్లు నిరంతరాయంగా 24 గంటల పాటు పనిచేసి గోదావరి నది నుంచి గరిష్ఠ స్థాయిలో నీటిని ఎత్తిపోసి 22 రిజర్వాయర్లను నింపనున్న ట్లు ప్రకటించారు. మంగళవారం సచివాలయం లో మీడియాతో అనౌపచారికంగా మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం రాజకీయ విమర్శలపై కాకుండా రైతుల రక్షణ, నీటి భద్రతపై దృష్టి సారించిందన్నారు. తొమ్మిది జిల్లాలకు ఉ పయోగపడే 22 రిజర్వాయర్లను వీలైనంత త్వరగా నింపేందుకు ఇంజినీర్లకు పూర్తి సామర్థ్యంతో పంపింగ్ వ్యవస్థను నడపాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. తక్కువ వర్షపాతం కారణంగా ఏర్పడుతున్న నీటి కొరతను ఎదుర్కొనేందుకు దేవాదుల పథకం పరిధిలోని అన్ని జలాశయాలను సాధ్యమైనంత మేర నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉత్తమ్ వెల్లడించారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, ప్రతి నిర్ణయం సాంకేతిక అవసరాలు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే హరీశ్ రావు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవాదులపై విమర్శలు చేయడానికి ముందు తాను నీటిపారుదల మంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలకు సమాధానం చెప్పాలని అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అసలు డీపీఆర్‌లో షీట్ పైల్ ఫౌండేషన్ ప్రతిపాదించగా, బీఆర్ఎస్ హయాం లో దానిని సెకెంట్ పైల్ ఫౌండేషన్‌గా ఎందు కు మార్చారో, ఆ నిర్ణయానికి ఎవరు అనుమతి ఇచ్చారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఆ మార్పులే తర్వాత నిర్మాణ సమస్యల కు దారితీశాయని, వాటికి బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. అదే విధంగా కాళేశ్వరం కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు రూ. 1,400 కోట్లు చెల్లించారన్న పార్టీ అధ్యక్షురాలు కె. కవిత చేసిన ఆరోపణలపై కూడా హరీశ్ రావు స్పందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం మిషన్ మోడ్‌లో అమలు చేస్తోందని పేర్కొన్న మంత్రి, భూసేకరణ, చట్టపరమైన అనుమతులు, నిర్మాణ పనులను వేగవంతం చేసి 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.




## ఎల్‌నినో కాదు.. కాంగ్రెస్ సృష్టించిన కరవు: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

“ఇది ఎల్‌నినో వల్ల వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరవు” అని వ్యాఖ్యానించారు.

జూలై 12న బీఆర్ఎస్ దేవాదుల ఎత్తిపోతల పథకం పంపులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాజెక్టును సందర్శించి 38 టీఎంసీల నీటిని ఎత్తిపోసి దేవాదుల పరిధిలోని 22 రిజర్వాయర్లను నింపుతామని ప్రకటించారని తెలిపారు. ఆ హామీలను నమ్మి రైతులు వరి నాట్లు ప్రారంభించారని, అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆ హామీలను పూర్తిగా మరిచిపోయిందని విమర్శించారు.

శాయంపేట, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి తదితర వరంగల్ ప్రాంతాల్లో రైతులు సాగునీటి కోసం ఆందోళనలు చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన సమ్మక్క బ్యారేజీలో తగినంత నీటి నిల్వలు ఉ ండటంతో పాటు గోదావరి నుంచి భారీగా వరద ప్రవాహం వస్తున్నప్పటికీ దేవాదుల పంపులను పూర్తిస్థాయిలో నడపడం లేదని ఆరోపించారు.

జూలై 13న అన్ని పది పంపులు పనిచేస్తాయని మంత్రులు ప్రకటించినప్పటికీ, జూలై 20 నాటికీ కేవలం ఐదు పంపులే నడుస్తున్నాయని అన్నారు. మంత్రులు వచ్చినప్పుడు మాత్రమే ఏడు పంపులు నడిపి, వారు వెళ్లిన తర్వాత మూడు పంపులకే పరిమితం చేస్తున్నారని ఆరోపించారు.

సాంకేతిక సమస్యలు ఏవీ లేని పరిస్థితిలో దేవాదుల వ్యవస్థను పూర్తిస్థాయిలో ఎందుకు వినియోగించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటివరకు 105 టీఎంసీల గోదావరి జలాలు సమ్మక్క బ్యారేజీ దాటి ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లిపోయాయని, కానీ ప్రభుత్వం కేవలం 1.9 టీఎంసీల నీటినే ఎత్తిపోసిందని అన్నారు. ఇదే కాలంలో సుమారు 12 టీఎంసీల వరకు నీటిని ఎత్తిపోసే సామర్థ్యం ఉన్నప్పటికీ దానిని వినియోగించలేదని విమర్శించారు.

ప్రపంచమంతా ప్రతి నీటి బొట్టును సంరక్షించే ప్రయత్నం చేస్తుంటే, తెలంగాణ నీటిని ప్రభుత్వం వృథాగా సముద్రంలో కలిసేలా చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. గత 50 రోజుల్లో అందుబాటులో ఉన్న నీటిలో కొంత భాగాన్నైనా ఎత్తిపోసి ఉంటే దేవాదుల పరిధిలోని 22 రిజర్వాయర్లను నింపి రైతులకు సాగునీరు అందించవచ్చని అన్నారు.

గత ఏడాది విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో దేవాదుల పంపులను దాదాపు 50 రోజుల ఆలస్యంగా ప్రారంభించారని, దాని వల్ల రైతులకు వందల కోట్ల రూపాయల పంటనష్టం వాటిల్లిందని ఆరోపించారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని రోజూ విమర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు వంటి తమ హామీల అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు అన్నారు. గత 30 నెలలుగా తుమ్మిడిహెట్టి పేరే చెబుతున్నారని, ఇప్పటివరకు గుప్పెడు మట్టిని కూడా కదపలేదని విమర్శించారు. రైతులకు సాగునీరు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైల్వే ఉద్యమ నిర్వహణ కోసం నూతన కమిటీ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట ప్రధాన వాణిజ్య కేంద్రం అందువల్ల రైలు సాధన అవసరాన్ని మొత్తం సమాజం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని వినియోగించుకోవడంలో భాగంగానే రైల్వేనుక హక్కుగా భావించాలని కోరారు సూర్యాపేట పట్టణానికి ఉన్న ప్రాధాన్యత అన్ని రాజకీయ పక్షాలు గుర్తించాలన్నారు. కోకన్వీనర్ ప్రతాప్ మాట్లాడుతూ రెండు రకాల రైళ్లు సూర్యాపేటకు రావాల్సిందేనని అది సాధించేవరకు పోరాటం ఆగదని రైల్వే లైన్ దారి మళ్లన ఒక కుట్ర అని ఆరోపించారు. కమిటీ సభ్యులు నల్లపాటి అప్పారావు ఈ ఉద్యమానికి సకలజనుల మద్దతు లభించాలని కోరారు.

### 24న వాణిజ్య భవన్ దగ్గర సంతకాల సేకరణ

సూర్యాపేట వాణిజ్య భవన్ చౌరస్తాలో 24వ తేదీ శుక్రవారం పదివేల సంతకాల సేకరణ కోసం కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. అదే రోజు కార్యక్రమం ముఖ్య అతిథ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని రాచూరి ప్రతాప్ ప్రకటించారు అలాగే కార్యక్రమానికి విస్తృతంగా హాజరై రైల్వే సాధన ఉద్యమాన్ని బలపరచాలని ఈ కార్యవర్గం మొత్తం ఈ ఉద్యమంలో భాగస్వామిగా మారడంతో పాటుగా ఇంకా అనేక జేఏసీలు ఏర్పడతాయని ఉద్యమం విస్తృతం అవుతుందని తెలిపారు.



## ఢిల్లీలో ఉద్రిక్తత...

(మొదటి పేజీ తరువాయి)

కోరినప్పటికీ నేతలు అక్కడి నుంచి కదలకపోవడంతో వారిని బలవంతంగా పోలీసు వాహనాల్లోకి ఎక్కించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం చోటు చేసుకున్నాయి. తమను పోలీసులు బలవంతంగా తరలించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. యువతకు న్యాయం చేయాలని ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగిస్తోందని రాహుల్ విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా అత్యంత భద్రత కలిగిన ప్రాంతంలో ఆందోళన చేపట్టడంతో నేతలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. నేతల నిర్బంధంతో లోక్ కల్యాణ్ మార్గ్ పరిసరాల్లో పోలీసు బలగాలను మోహరించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కిడాంబి శ్రీకాంత్

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాంత్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. భారత బ్యాడ్మింటన్‌కు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కిడాంబి శ్రీకాంత్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆరోపణలు కాదు నిధులు తీసుకురండి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో క్యూర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్న మంత్రి, ఆ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలకు తమ అభిప్రాయాలను వెల్లడించే పూర్తి అవకాశం ఉ ంటుందని తెలిపారు. బీజేపీ కూడా తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధుల ద్వారా సభలో తన వైఖరిని వెల్లడించాలని, ముందుగానే వివాదాలు సృష్టించడం సరికాదన్నా రు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కల్పించాలా వద్దా అనే అంశంపై బీజేపీ తన స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని మంత్రి డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు నిర్మించడం రాజకీయ కోణంలో కాకుండా ప్రజా సంక్షేమ దృక్పథంతో చూడాలని సూచించారు. గృహ నిర్మాణ పథకంలో కేంద్ర నిధులు ఉన్నాయని బీజేపీ చేస్తున్న వాదనపై స్పందిస్తూ, తెలంగాణకు మరిన్ని నిధులు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించాలని సవాల్ విసిరారు.

## రైతుల ఉసురు తీసిన కాంగ్రెస్ నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ 5లక్షల రూపాయల చొప్పున పంపిణీ చేశారు. రైతులు ఆపదలో ఉ ంటే కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మానవత్వం చూపలేదని, కష్టకాలంలో అన్నదాతలకు అండగా నిలబడాలన్న ఉ ద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీ ఈ సాయం అందించిందని ఆయన స్పష్టం చేశారు.

### పరిహారం ఇవ్వని కాంగ్రెస్ సర్కారు

దుర్ఘటన జరిగి రెండున్నర నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు ఐదు పైసల సాయం కూడా అందలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. స్థానికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా, రాష్ట్రంలో కాంగ్రెస్



అధికారంలో ఉన్నా దున్నపోతు మీద వాన పడ్డట్లుగానే ప్రభుత్వ తీరు ఉందన్నారు. చనిపోయిన నలుగురిలో ఒకరికి మాత్రమే కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమా కింద ఐదు లక్షల రూపాయలు వచ్చాయని, మిగతా ముగ్గురికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదరణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలాపూర్ పోక్సో కేసులో ప్రధాన నిందితుడికి పదేళ్ల జైలు

హైదరాబాద్, జూలై 21 బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో ఎల్‌బీ నగర్ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం ఇద్దరు నిందితులకు శిక్ష విధించింది. ప్రధాన నిందితుడు సంపంగి చంద్రశేఖర్ (23)కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించగా, సహ నిందితుడు బొల్లిపాక మధు (22)కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.7 వేల జరిమానా విధించింది. అదేవిధంగా బాధితులకు పరిహారంగా ఒకరికి రూ.50 వేల, మరొకరికి రూ.1 లక్ష చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తు అధికారిగా అప్పటి ఇన్‌స్పెక్టర్ బి. భాస్కర్ (ప్రస్తుతం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు), రెండో దర్యాప్తు అధికారిగా అప్పటి ఏసీపీ కె. పురుషోత్తం రెడ్డి (ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ), అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి. సత్యనారాయణ, గంగా రెడ్డి, సీడీవో కె. శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కె. రాందాస్‌తో పాటు బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అభియోగ పక్షం తరఫున వాదనలు వినిపించి కేసు విచారణకు సహకరించారు

# శ్వేత సంపాదకీయం

**బుధవారం 22-7-2026**

# ఉరుముతున్న యుద్ధమేఘాలు!

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్‌పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు.

ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్‌కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు.

నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు. శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.



# ఐక్యతకు ప్రతీకగా బాజీపూర్ గ్రామ ముఖద్వారం

## రూ.12 లక్షలతో నిర్మాణం, ప్రారంభోత్సవం ఘనం

నాగర్ కర్నూల్ జిల్లా, జూలై 21: గ్రామస్తుల ఐక్యత, యువత చైతన్యం కలగలిస్తే ఏ కలనైనా సాకారం చేసుకోవచ్చని నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం బాజీపూర్ నిరూపించింది. ఎన్నో ఏళ్లుగా బాజీపూర్ గ్రామానికి ప్రత్యేకమైన ప్రవేశ ద్వారం లేక గుర్తింపు కొరవడటంతో, గతంలో పెద్దలు చేసిన ప్రయత్నాలు ఫలించక చిరకాల వాంఛగా మిగిలిపోయింది. అయితే గత ఐదేళ్లుగా గ్రామంలో పెరిగిన యువ చైతన్యం, పెద్దల ఆశీస్సులు, ఆత్మీయుల సహకారంతో శ్రీరామ నవమి కల్యాణం, ఆంజనేయస్వామి ఆలయంలో గజస్తంభ స్థాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మొదలైన ఐక్యత.. నేడు గ్రామానికి శాశ్వత గుర్తింపు తెచ్చే అభివృద్ధి పథంలోకి అడుగుపెట్టింది. శ్రీ ఆదిత్య శ్రీ పరాశ్రీ స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఐక్యమైన గ్రామస్తులు, బాజీపూర్‌కు సరికొత్త శోభను తీసుకువచ్చారు. బాజీపూర్ గ్రామానికి చెందిన బీరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామ పెద్దలు, యువత, దాతలు మరియు ఆత్మీయులను సమన్వయం చేస్తూ సుమారు రూ. 12 లక్షల వ్యయంతో వట్టెం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి వద్ద ఈ నూతన ముఖద్వారాన్ని నిర్మించారు. నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించి, రూపుదిద్దిన ఈ సుందర ఆర్చ్‌ను గ్రామ పెద్దలు, యువత మరియు ఆత్మీయుల సమక్షంలో కోలాహలంగా ప్రారంభించారు. గతంలో సాధారణంగా ఉన్న గ్రామ ప్రవేశ మార్గం ఈ నూతన ముఖద్వారంతో సరికొత్త కళను సంతరించుకోవడమే కాకుండా, గ్రామంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరికీ బాజీపూర్ ప్రత్యేకతను చాటిచెప్పేలా నిలిచింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎడుదొడ్ల రాజేందర్ రెడ్డి, బీరెడ్డి బాల్ రెడ్డి, రామ్ రెడ్డి, హన్మంతు, కృష్ణయ్య, అల్వాల బాలయ్య, బుచ్చిరెడ్డి, నిరంజన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ గౌడ్, శివుడు, చిరంజీవితో పాటు వట్టెం గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దల



కలలను నేటి తరం యువత ఐక్యతతో సాకారం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. ముఖద్వారం నిర్మాణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా ప్రత్యేక చొరవ చూపిన బీరెడ్డి వెంకట్ రెడ్డికి గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.



# రైతుల ఉసురు తీసిన కాంగ్రెస్ నిర్లక్ష్యం

**గోడకూలి చనిపోయిన రైతులకు బీఆర్ఎస్ సాయం**

**ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు అందజేసిన కేటీఆర్**

**నయాపైసా సాయం చేయని కాంగ్రెస్ సర్కారు**

మంచిర్యాల, జూలై 21: ప్రభుత్వ నిర్లక్ష్యం, కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న దుస్థితి వల్లే లక్షెట్టిపేటలో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ధాన్యం కొనేటోడు లేక, సంచులు ఇచ్చేటోడు లేక రైతులు ముప్పై, అరవై రోజుల పాటు కొనుగోలు కేంద్రాల వద్దే కాపలా కాయాల్సిన దుస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట సమీపంలోని అంకతిపల్లిలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. మే 6వ తేదీన కొనుగోలు కేంద్రం వద్ద తమ పంటను కాపాడుకునే క్రమంలో గోడ కూలి మృతి చెందిన నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ 5లక్షల రూపాయల చొప్పున పంపిణీ చేశారు. రైతులు ఆపదలో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మానవత్వం చూపలేదని, కష్టకాలంలో అన్నదాతలకు అండగా నిలబడాలన్న ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీ ఈ సాయం అందించిందని ఆయన స్పష్టం చేశారు.

**పరిహారం ఇవ్వని కాంగ్రెస్ సర్కారు**

దుర్ఘటన జరిగి రెండున్నర నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు ఐదు పైసల సాయం కూడా అందలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. స్థానికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దున్నపోతు మీద వాన పడ్డట్లుగానే ప్రభుత్వ తీరు ఉందన్నారు. చనిపోయిన నలుగురిలో ఒకరికి మాత్రమే కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమా కింద ఐదు లక్షల రూపాయలు వచ్చాయని, మిగతా ముగ్గురికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదరణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# బీఆర్ఎస్‌లో ఉద్యమకారుల కోసం పోరాడి బలయ్యా!

**టీఆర్ఎస్ అధినేత్రి కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాలయాపన చేయొద్దని కేశవరావుకు సూచన**

**ఉద్యమకారులకు వెంటనే పింఛన్లు ఇవ్వాలన్న కవిత**

హైదరాబాద్, జూలై 21: తెలంగాణ ఉద్యమకారుల శ్రేయస్సు కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంతర్గతంగా పోరాటం చేసి బలయ్యానని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని కలిసి ఒక సమగ్ర నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమకారులతో కలిసి భుజం భుజం కలిపి పోరాటం చేశానని, వారికి గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని పలు అంతర్గత వేదికలపై ప్రశ్నించానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యమకారులను గుర్తించడం, గౌరవించడం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం సంతోషదాయకమని కవిత పేర్కొన్నారు. అయితే కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ప్రజల్లో ఉందనే విమర్శలు ఉన్నాయని, ఆ భావన తప్పు అని తమ పనితీరుతో నిరూపించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం చేయకూడదని, స్వతంత్రత సైనిక్ సమ్మాన్ తో పాటు హైదరాబాద్ విమోచన ఉద్యమ నిబంధనలను కూలంకషంగా పరిశీలించాలని కమిటీని కోరారు.

**గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలి**

దేశంలోని గోవా, మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, దాద్రా నగర్ హవేలి రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ఇస్తున్నట్లే ఇక్కడ కూడా పింఛన్లు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. జార్ఖండ్ నమూనాలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేసి గౌరవించాలని సూచించారు. తాను చెప్పే సూచనల వల్ల ఉద్యమకారులకు మేలు జరిగితే తన జన్మ ధన్యమవుతుందని, ఉద్యమకారులకు అండగా ఉండటమే తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వివరించారు.

# ప్రతి ఓటులో ప్రజాస్వామ్య స్పందన..

**ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం**

**విస్తృత వినియోగం లక్ష్యంగా నమూనా ప్రమాణాల రూపకల్పనకు కసరత్తు**

**ఓటర్ల అర్హతపై అత్యుత్తమ విధానాలపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో వక్తల మాట**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రజల భాగస్వామ్యమే అసలైన బలమని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అమూల్యమైన శక్తి అని వక్తలు పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది కేవలం రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమే కాదని, ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన అత్యున్నత బాధ్యత కూడా అని వారు స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని లెమన్ ట్రీ హోటల్‌లో ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడీఈఎం), ఈసీఐ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (ఐడియా), ఏపీ సీఈవో సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల అర్హతలపై అంతర్జాతీయ వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యశాలకు ఈసీఐ, ఐఐఐడీఈఎం, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల విభాగాల ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు భౌతికంగా, వర్చువల్‌గా హాజరయ్యారు. లిఈ కార్యక్రమం ముఖ్య అతిథి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠాలి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, దాని సంస్థలు, ఎన్నికల వ్యవస్థలు సజావుగా, సమర్థవంతంగా పనిచేయడమనేది వివిధ పక్షాల చురుకైన, బాధ్యతాయుతమైన భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుందని.. ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్య విజయానికి, విశ్వసనీయతకు, బలోపేతానికి నిజమైన పునాది అని పేర్కొన్నారు. మంచి అవగాహనతో సరైన నిర్ణయం తీసుకోగల ఓటరే ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లడానికి కీలకమన్నారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో కొన్ని జిల్లాలు, ప్రాంతాల్లో పోలింగ్ శాతం 30% లేదా అంతకంటే తక్కువగా ఉండేదని.. ఆ తర్వాత అది క్రమేణా పెరుగుతూ వస్తోందని.. ఇటీవల పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఇది 92 శాతం దాటిందని వివరించారు.

ఓటర్లలో అవగాహన, వారి భాగస్వామ్యం కోసం ఈసీఐ తీసుకున్న బలమైన చర్యలు ఈ ఫలితాలకు దోహదం చేశాయన్నారు. ఓటు వేయడం కోసం ప్రజలు తమ జీవనోపాధిని లేదా ఉద్యోగాలను వదిలి సొంత ఊళ్లకు రాకుండా, ఎన్నికల ప్రక్రియలో వారిని ఎలా భాగస్వాములను చేయాలనే దానిపై దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్త అత్యుత్తమ విధానాల అధ్యయనం, సమాచార మార్పిడికి



ఇలాంటి కార్యశాలలు ఉపయోగపడతాయని అనిల్‌చంద్ర పునేఠా పేర్కొన్నారు. ప్రసంగంలో భాగంగా స్కాండినేవియన్ దేశాల్లో ఓటర్ల ఉన్నత స్థాయి అవగాహన గురించి కూడా వివరించారు. అక్షరక్రమంలోనే కాదు.. పోలింగ్ శాతంలోనూ ముందుండాలి: రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ ఎన్.రమేష్ కుమార్‌లి

అక్షరక్రమంలోనే కాదు.. పోలింగ్ శాతంలోనూ ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ముందుండాలని ప్రత్యేక అతిథి, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదని.. అది బాధ్యత కూడా అని, విశిష్టమైన ఓటు హక్కు గురించి యువత తెలుసుకొని, అందరికీ తెలియజేయాలని అన్నారు. పొరుగు దేశాలతో చూస్తే మన భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉందని.. ఇందుకు ప్రధాన కారణం ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో, విచక్షణతో పనిచేయడమేనని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగపరంగా లభించిన హక్కు అని.. దాన్ని బాధ్యతాయుతంగా భావించాలి, గౌరవించాలి, గుర్తించాలి, వ్యవహరించాలని.. అలా లేనప్పుడు అది బాధ్యతారాహిత్యమే అవుతుందన్నారు.



## ఏపీలో మహిళా సాధికారతే లక్ష్యంగా మంత్రి కొండపల్లి ఢిల్లీ పర్యటన

**మొదటి పేజీ తరువాయి**

మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించే లక్ష్యంతో మంత్రి కొండపల్లి కొన్ని కీలక ప్రతిపాదనలను కేంద్ర కార్యదర్శి ముందు ఉంచారు. స్త్రీ నిధి ద్వారా్రావీఖీవీజు పథకం అమలుపై కేంద్ర కార్యదర్శితో కీలక చర్చలు జరపడంతో పాటు స్త్రీ నిధి రుణాలతో ఏర్పాటు చేసే పీఎంఎఫ్ఎంఈ (్రావీఖీవీజు) యూనిట్ల సబ్సిడీ మొత్తాన్ని నేరుగా 'స్త్రీ నిధి' ఖాతాకే విడుదల చేయాలని కోరారు. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ూా×ఖీ) కింద వాణిజ్య బ్యాంకులకు ఇస్తున్న తరహాలోనే పీఎంఎఫ్ఎంఈ పథకం కింద స్త్రీ నిధి ద్వారా ూఎ+ మహిళలకు అందించే రుణాలకు కూడా వడ్డీ రాయితీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు శిక్షణ, మార్గదర్శకత్వం, హ్యాండ్‌హోల్డింగ్ సేవలు అందించేందుకు జిల్లా, మండల సమాఖ్యలను్రావీఖీవీజు జిల్లా వనరుల సంస్థలుగా (ఱూాం) గుర్తించాలని మంత్రి చేసిన ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి అవినాష్ ప్రకాశ్ జోషి, సంయుక్త కార్యదర్శి దేవేష్ దేవల్ సానుకూలంగా స్పందించారు. అలాగే స్త్రీ నిధి ఖాతాకు సబ్సిడీ విడుదల, రుణాలకు వడ్డీ రాయితీ అంశాలను ప్రాధాన్యతతో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

కేంద్ర అధికారులతో చర్చలు విజయవంతం కావడం పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి లభించే ఈ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ూఎ+ మహిళలకు పీఎంఎఫ్ఎంఈ పథకం మరింత చేరువవుతుందని, ఆహార ప్రాసెసింగ్ రంగంలో మహిళల ఉపాధి, ఆదాయ వృద్ధికి కొత్త అవకాశాలు లభిస్తాయన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

అల్లూరి సీతారామరాజు భోగాపురం విమానాశ్రయంలో స్వయం బ్రాండ్ స్టాల్... కేంద్ర మంత్రి, జీఎంఆర్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని స్వయం సహాయక సంఘాల (ూఎ+) మహిళలు తయారు చేసే 'స్వయం' (ూఔఔూవీ) బ్రాండ్ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్ కల్పించే క్రమంలో భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో స్వయం ఉత్పత్తుల విక్రయం కోసం ప్రత్యేక స్టాల్ కేటాయించాలని మంత్రి కొండపల్లి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారిని, జీఎంఆర్ (+వీ=) విమానాశ్రయ యాజమాన్యాన్ని కూడా కలసి రిటైల్ స్టాల్ కేటాయింపుపై చర్చించగా... వారిద్దరు స్టాల్ కేటాయింపునకు పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## తల్లికి వందనం లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన

**జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకానికి సంబంధించి అర్హుల జాబితా, అనర్హుల జాబితా, పరిశీలనలో ఉన్న లబ్ధిదారుల జాబితాలు జూలై 22 నుంచి జిల్లాలోని ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయంలో ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించబడనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తెలిపారు. తమ పేరు జాబితాలో లేకపోవడం, వ్యక్తిగత వివరాల్లో పొరపాట్లు ఉండటం, అనర్హుల జాబితాలో పేరు ఉండటం లేదా ఇతర అభ్యంతరాలు ఏవైనా ఉన్నట్లయితే, సంబంధిత మ్యాప్ చేయబడిన స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు కార్యాలయాన్ని సంప్రదించి తమ ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులను జూలై 22 మధ్యాహ్నం నుంచి స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు తమ అభ్యంతరాలు, సమస్యలను నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి అర్హులైన వారికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు -- జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ**



విజయవాడ: జూన్ 21,2026.

జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలల సంరక్షణ అంశాలు -- బాల న్యాయ వ్యవస్థ అమలుపై" జిల్లా స్థాయి సమీక్షా సమావేశం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ, కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, వి.గాంధీబాబు పాల్గొని జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి బాలుడికి విద్య, వైద్యం, భద్రత, పోషకాహారం వంటి ప్రాథమిక హక్కులు సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి పథకం అర్హులైన బాలలకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో బాలల సమగ్ర అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. బాలల విద్య, ఆరోగ్యం, పోషకాహారం కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాయని, వాటి ప్రయోజనాలు ప్రతి చిన్నారికి అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా రాత్రి బస చేయాలని ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా బోధించాలని పేర్కొన్నారు.



## ఆర్వీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**సూర్యాపేట, జూలై 21**

సూర్యాపేట జిల్లాలో ఇటీవల తాటి చెట్టు మీద నుంచి ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ఇద్దరు గౌడ కుటుంబాలకు ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. సూర్యాపేట మండలం కాసరబాద్ గ్రామానికి చెందిన దివంగత పోలగాని శ్రీనివాస్ గౌడ్ సతీమణి వసంత గౌడ్‌కు రూ.10 వేల చెక్కును, కేటీ అన్నారం గ్రామానికి చెందిన దివంగత ఉయ్యాల జానయ్య గౌడ్ సతీమణి నాగలక్ష్మికి మరో రూ.10 వేల చెక్కును ప్రముఖ గుండె వైద్య నిపుణులు, ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్ మంగళవారం అందజేశారు. మొత్తం రూ.20 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబాలకు అందించి తమ వంతు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, గౌడ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్, పబ్బతి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తండా అంజయ్య గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, జిల్లా కార్యదర్శి బట్టిపల్లి సాయికుమార్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు లింగాల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి సురభి శ్రీధర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి మండవ సైదులు గౌడ్, కుటుంబ సభ్యులు ఉయ్యాల కృష్ణ గౌడ్, పోలగాని వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా.. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం టీజీఎస్‌పీడీసీఎల్

**హైదరాబాద్, జూలై 21**

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటుగా నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్‌పీడీసీఎల్) కట్టుబడి ఉందని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఎనర్జీ కమిటీ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని పరిశ్రమల ప్రతినిధుల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. సమావేశంలో పారిశ్రామిక ప్రాంతాల్లో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలు, విద్యుత్ బిల్లింగ్ సమస్యలు, కొత్త విద్యుత్ కనెక్షన్ల మంజూరు గడువులు, ఆమోదిత లేఅవుట్లకు దశలవారీగా ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు, విద్యుత్ పరికరాల లభ్యత, క్యాప్టివ్ పవర్ వినియోగదారులపై క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీ, కొత్త కనెక్షన్లకు అవసరమైన పత్రాలపై అవగాహన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పరిశ్రమల ప్రతినిధులు విద్యుత్ సరఫరా విశ్వసనీయతను మరింత పెంచాలని, వినియోగదారుల సేవలను సరళీకృతం చేయాలని, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, కొత్త విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో పరిశ్రమల పాత్ర కీలకమని, వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. సమావేశంలో వచ్చిన ప్రతి సూచనను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిశ్రమలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి సమీక్ష సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు.


## హైదరాబాద్ మెట్రో నిర్వహణ, విస్తరణ ప్రణాళికలపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సమీక్ష

**హైదరాబాద్, జూలై 21**

దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం హైదరాబాద్ మెట్రో రైలును సందర్శించి, నిర్వహణ వ్యవస్థలు, ఆపరేషన్లు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలను సమీక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్), ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) ఉన్నతాధికారులతో సమావేశమై మెట్రో కార్యకలాపాలు, నిర్వహణ విధానాలు, ప్రయాణికుల సంఖ్య, చేపడుతున్న కార్యక్రమాలు, ప్రతిపాదిత విస్తరణ ప్రాజెక్టులపై వివరాలు తెలుసుకున్నారు. రైల్వే లెవల్ క్రాసింగ్‌లకు సంబంధించిన మెట్రో పనులకు దక్షిణ మధ్య రైల్వే సహకారాన్ని కొనసాగించాలని మెట్రో అధికారులు కోరారు. ఈ సమావేశంలో హెచ్ఎంఆర్ఎల్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్ సింగ్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ కేవీబీ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్ చిప్లుంకర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అనంతరం శ్రీవాస్తవ నాగోల్ మెట్రో నిర్వహణ డిపోను సందర్శించి ఆపరేషన్స్ కంట్రోల్ సెంటర్, నిర్వహణ షెడ్లు, పిట్ లైన్, కోచ్‌ల నిర్వహణ సౌకర్యాలను పరిశీలించారు. రైళ్ల పర్యవేక్షణ వ్యవస్థలు, భద్రతా ప్రమాణాలు, విపత్తు నిర్వహణ, ఆధునిక నిర్వహణ సాంకేతికతలపై అధికారులు ఆయనకు వివరించారు. మెయింటెనెన్స్ డిపోకు వెళ్లే పాయింట్లు, క్రాసింగ్‌లను కూడా పరిశీలించిన ఆయన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ మెట్రో నిర్వహణ ప్రమాణాలు, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని ప్రశంసించిన శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే--హైదరాబాద్ మెట్రో మధ్య సమన్వయం మరింత బలోపేతమైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు

**జిల్లా అధికారులకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశం**




సూర్యాపేట, జూలై 21

జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమర్థవంతమైన రోడ్డు భద్రత చర్యలు అమలు చేయాలని రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జాతీయ రహదారులపై రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలుపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు బీహార్, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలు మాత్రమే అనుసరణ నివేదికలు సమర్పించాయని, మిగిలిన రాష్ట్రాలు కూడా త్వరితగతిన నివేదికలు పంపాలని సూచించారు. జాతీయ రహదారులపై అనధికారిక పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేయడంతో పాటు భారీ వాహనాల కోసం తగిన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారుల అధికారులు, పోలీసు శాఖ, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రహదా రులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాల ని, ప్రమాదాలు ఎక్కు వగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రులను మ్యాపింగ్ చేసి అత్యవసర వైద్య సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారుల పక్కన కొత్తగా మద్యం దుకాణాలకు ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. జాతీయ రహదా రులకు అనుసంధానంగా ఉన్న రహదారుల్లో ప్రమాదాల ను తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రోడ్డు భద్రత అంశాన్ని సుప్రీం కోర్టు అత్యంత నిశితంగా పర్యవేక్షిస్తోందని, అన్ని శాఖల సమ న్వయం, పోలీసు సహకారంతో మార్గ దర్శకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు. వీడియో కాన్ఫరె న్స్‌లో రవాణా శాఖ అధికారి పురుషోత్తం రెడ్డి, ఎంవీఐ నవీన్, కలెక్టరేట్ సూపరిం టెండెంట్ రాజేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ సవరణలో సూర్యాపేటను రాష్ట్రంలో నంబర్-1గా నిలపాలి

సూర్యాపేట, జూలై 21



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్‌పై మండల అధ్యక్షులు, బూత్ సూపర్‌వైజర్లు, ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు పాల్గొన్నారు. ప్రస్తుతం సూర్యాపేట నియోజకవర్గంలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో 78 శాతం పనులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పది రోజుల పాటు వ్యక్తిగత పనులను పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ పూర్తి సమయాన్ని ఈ కార్యక్రమానికి కేటాయించి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంపై ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి బూత్‌లో లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని అన్నారు. నియోజకవర్గంలోని కొన్ని బూత్‌లలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) ఇంకా క్షేత్రస్థాయిలో పనిచేయడం ప్రారంభించలేదని, వెంటనే గ్రామాలు, కాలనీల్లోకి వెళ్లాలని సూచించారు. బీఎల్‌వోల సమాచారం కోసం ఎదురుచూడకుండా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను స్వయంగా పరిశీలించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బీఎల్‌ఏలు చురుకుగా పనిచేయకపోతే ఇతర రాజకీయ పార్టీలు ఆ అవకాశాన్ని వినియోగించుకునే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రతి బీఎల్‌ఏ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శిస్తూ ప్రతి బూత్, ప్రతి ఇల్లు, ప్రతి ఓటరిని చేరుకునేలా కార్యాచరణ కొనసాగించాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఎస్ఐఆర్ అమలులో నంబర్-1 స్థానంలో నిలబెట్టేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

సూర్యాపేట, జూలై 21




ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) రోజుకు కనీసం 100 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. జూలై 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 లక్షల ఓటర్ల వివరాలు డిజిటలైజ్ కాగా, గత ఏడు రోజుల్లో కేవలం 22 లక్షల వివరాలు మాత్రమే నమోదయ్యాయని, ఈ పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. తదుపరి సమీక్షా సమావేశం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేలా అన్ని జిల్లాలు కృషి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి తక్కువగా ఉందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి వచ్చే వారం గరిష్ఠ స్థాయిలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రక్రియకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన అన్నారు. ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని, బీఎల్‌వోలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటర్లపై ఆధార్ వివరాలు ఇవ్వాలని ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ఆన్‌లై న్‌లో ఇప్పటికే ఎన్యూమ ేషన్ ఫారం సమర్పించిన ఓటర్లను మళ్లీ ఆఫ్‌లైన్ ఫారం ఇవ్వాలని కోరాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఓటరికి ఎన్యూవ ం రేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారం నింపడం లో అవసరమైన సహాయం అందించా లని, ఈ ప్రక్రియపై రూపొందించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. కొంతమంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందలేదని, మరికొందరి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడ్డాయని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అలాగే జీవించి ఉన్న కొందరిని మరణించిన వారిగా నమోదు చేసిన ఘటనలను వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, 50 శాతం కంటే తక్కువ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకం గా గుర్తించి అక్కడ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో ప్రేమ్‌రాజ్, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, సూర్యాపేట తహసీల్దార్ సాయిగౌడ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజేందర్ రెడ్డి, ఇతర ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జి ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనే

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

అవునూరి మధు సూర్యాపేట, జూలై 21




ఢిల్లీలోని జంతర్ మంతర్--పార్లమెంట్ పరిసరాల్లో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, విద్యా సమస్యలు మరియు ఇతర ప్రజా సమస్యలపై ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువజన సంఘాలపై పోలీసులు లాఠీచార్జి, భాష్పవా యు గోళాల ప్రయోగం చేయడాన్ని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు అవునూరి మధు అన్నారు. ఢిల్లీలో జరిగిన పోలీసు చర్యకు నిరసనగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవునూరి మధు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు విద్యా వ్యవస్థలో పారదర్శకత, న్యాయం కోరుతూ ఆందో ళన చేస్తున్న తరుణంలో, వారి సమస్యలను పరిష్కరిం చాల్సిన కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో అణచివేత కు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రశ్నించే గొంతులను కేసులు, లాఠీచార్జీలు, భాష్పవాయు గోళాలతో అణచి వేయాలనే ధోరణి ప్రజా స్వామ్యానికి ప్రమాదకర సంకేత మని ఆయన విమర్శిం చారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనురాధ, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలెబోయిన కిరణ్ కుమార్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పీఓడబ్ల్యూతో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, అరుణోదయ జిల్లా అధ్యక్ష--కార్యదర్శులు కంచనపల్లి సైదులు, ఎర్ర ఉమేష్, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు చిరంజీవి, శ్రీశైలం, రాజన్న, దూదిపాల ప్రవీణ్, రాచకొండ ఉదయ్, సామ నర్సిరెడ్డి, బొల్లె వెంకన్నతో పాటు విద్యార్థులు, యువజనులు పాల్గొన్నారు.



# సుదర్శన జయంతి వేడుకలు ఘనంగా

సూర్యాపేట, జూలై 21

జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సుదర్శన జయంతి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే శ్రీ సుదర్శన భగవానునికి నవకలశ తిరుమంజన స్నపనం నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, శ్రీ సుదర్శన శతనామార్చనలతో విశేష పూజలు నిర్వహించి సుదర్శన యాగం వైభవంగా చేపట్టారు. యాగం సందర్భంగా భక్తులు "జయ జయ శ్రీ సుదర్శన" అంటూ భక్తి నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. మధ్యాహ్నం మహా పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ, శ్రీ సుదర్శన భగవానుని ఆరాధన వల్ల ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగడంతో పాటు గ్రహబాధలు, దృష్టిదోషాలు తొలగుతాయని తెలిపారు. ప్రతి కుటుంబం సుదర్శన యాగం నిర్వహించుకోవడం శ్రేయస్కరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆండాళ్ గోష్ఠి, వికాస తరంగిణి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక ఫెలోగా సూర్యాపేటకు చెందిన డాక్టర్ రుద్రంగి ఎంపిక

సూర్యాపేట, జూలై 21



తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ శాస్త్రవేత్త డాక్టర్ శశి రవి సుమన్ రుద్రంగి ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్ గా ఎన్నికయ్యారు. రసాయన ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ తయారీ రంగాల్లో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవం లభించింది. ప్రస్తుతం ఆయన ఐర్లాండ్‌కు చెందిన ఒలేమా ఆంకాలజీ (రాశ్రీవమ్ఖ రాఅఫశీశ్రీశీస్త్రవ) సంస్థలో అసోసియేట్ డైరెక్టర్--జవీజ డ్రగ్ ప్రొడక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 1922లో స్థాపితమైన ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల్లో రసాయన, బయోకెమికల్, ప్రాసెస్ ఇంజినీర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న అంతర్జాతీయ వృత్తిపర సంస్థ. ఈ సంస్థ ప్రదానం చేసే హోదా అత్యున్నత గౌరవాల్లో ఒకటిగా పరిగణిం చబడుతుంది. రసాయన ఇంజినీరింగ్ రంగం లో అసాధారణ నాయకత్వం, సాంకేతిక నైపు ణ్యం, పరిశ్రమ అభివృద్ధికి విశేష సేవలు అందించి న సీనియర్ నిపుణులకు మాత్రమే ఈ ఫెలోషిప్ లభిస్తుంది. డాక్టర్ రుద్రంగి ఫార్మా స్యూటికల్ సైన్స్, కెమికల్ ఇంజినీరింగ్ రంగాల కలయికలో విశేష కృషి చేశారు. కెమిస్ట్రీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ కంట్రోల్స్ (జవీజ), ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, తయారీ సాంకేతి కత, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, ప్రాసెస్ స్కేల్-అప్, వినూత్న ఔషధాల అభివృద్ధి, వాణిజ్యీకరణ వంటి కీలక విభాగాల్లో ఆయనకు విశేష అనుభవం ఉంది. పరిశోధనలను నాణ్యమైన ఔషధ తయారీ ప్రక్రియలుగా మలిచి, రోగులకు అందుబాటులోకి తీసు కురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే డాక్టర్ రుద్రంగి రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా గుర్తింపు పొందారు. అలాగే చార్టర్డ్ సైంటిస్ట్ , చార్టర్డ్ కెమిస్ట్ హోదాలను కూడా పొందారు. అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలు అందుకున్న ఆయన అనేక శాస్త్రీయ పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన సదస్సుల్లో ముఖ్య వక్తగా పాల్గొని, పలు శాస్త్రీయ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుద్రంగి మాట్లాడుతూ, ఫెలోగా ఎన్నిక కావడం నా వృత్తి జీవితంలో ఒక గొప్ప మైలురాయి. ఈ గౌరవానికి నా కుటుంబ సభ్యులు, గురువులు, సహచరులు, సహోద్యోగుల ప్రోత్సాహమే కారణం. వినూత్నత, శాస్త్రీయ ప్రతిభ, పరస్పర సహకారంతో ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ అభివృద్ధికి, ప్రపంచవ్యాప్తంగా రోగుల జీవితాలను మెరుగుపరిచే ఔషధాల అభివృద్ధికి మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.



# రోడ్డు భద్రతపై ఎరైవ్ ఎలైవ్ అవగాహన కార్యక్రమం

ఆత్మకూర్ (ఎస్), జూలై 21

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూర్ (ఎస్) పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఐలయ్య ఆధ్వర్యంలో 'ఎరైవ్ ఎలైవ్' (ూతీతీఱజవ ూశ్రీఱజవ) రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు, స్థానిక ప్రజలకు రహదారి భద్రతా నిబంధనలపై ఎస్ఐ ఐలయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఐలయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 'ఎరైవ్ ఎలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా అమూల్యమైన ప్రాణాలను బలితీసుకుంటుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమే కాకుండా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతుందని హెచ్చరించారు. అతివేగంతో వాహనాలు నడపకుండా నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వినియోగించరాదని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించి సురక్షితమైన ప్రయాణానికి అందరూ కృషి చేయాలని ఎస్ఐ ఐలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**వ్యక్తిగత మరుగుదొడ్లు, తాగునీరు, ఉపాధి హామీ పనులపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు**

**సూర్యాపేట, జూలై 21**

జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, జల సంరక్షణ, తాగునీటి నిర్వహణ, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వి.బి. రామ్‌జీ, స్వచ్ఛ భారత్ మిషన్, జలసిరి, ఎల్‌నినో పరిస్థితులు, వ్యవసాయ సంబంధిత అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో వెబ్‌ఎక్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిపాదనలు వెంటనే సమర్పించి, మరుగుదొడ్డి లేని ప్రతి అర్హ కుటుంబానికి మంజూరు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ, నాన్-ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన ప్రతిపాదనలను విడివిడిగా పంపాలని, మంజూరైన మరుగుదొడ్ల ఫొటోలను స్వచ్ఛ భారత్ మిషన్ యాప్‌లో అప్‌లోడ్ చేసి నిధులు విడుదలయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జలసిరి, తాగునీటి నిర్వహణ, జల సంరక్షణ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంకుడు గుంతలు, బోరుబావుల పునరుద్ధరణ, ఇంటి పైకప్పుల వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, వ్యవసాయ కుంటల ఏర్పాటుకు అధిక సంఖ్యలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఉద్యానవన, ఆయిల్‌పామ్ రైతులను ప్రోత్సహించి వ్యవసాయ కుంటలు, బోరుబావుల పునరుద్ధరణ పనులను విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పైకప్పుల వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయడం, ప్రతి గ్రామ సమాఖ్య భవనానికి సామూహిక పారిశుద్ధ్య సముదాయం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం, పాఠశాల మరుగుదొడ్ల అంచనాలను తక్షణమే సిద్ధం చేసి ఆమోదానికి పంపాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని, గ్రామ పంచాయతీ తీర్మానాల కోసం వేచి చూడకుండా అవసరమైన తీర్మానాలు తీసుకుని పనుల ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని పథకాలలో సమాచారం ఖచ్చితత్వం, సకాలంలో ప్రతిపాదనల సమర్పణ, చెల్లింపుల పూర్తి, క్షేత్రస్థాయి ధృవీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, లక్ష్యాలు పూర్తయ్యే వరకు ప్రతిరోజూ పర్యవేక్షణతో పాటు క్లస్టర్‌వారీ సమీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ సన్యాసయ్య, జడ్పీ సీఈఓ శిరీష, డీపీఓ యాదగిరి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఉన్నత వారాహి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్యాపేట, జూలై 21**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో నిర్వహిస్తున్న వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏడో రోజు అమ్మవారు ఉన్నత వారాహి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, శ్రీచక్ర కుంకుమార్చన, గులాబీ పూలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఉన్నత వారాహి మాత మహిమను భక్తులకు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహార ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు నూక వెంకటేశం గుప్తా, అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశ్‌రావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, దేవర్శెట్టి సోమయ్య, వందనపు వెంకటేశ్వర్లు, కక్కిరేణి పద్మ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తంతో పాటు భక్తులు గజ్జి నవీన్, నీలిమ, తాళ్లపల్లి సత్యనారాయణ, నంద్యాల స్వాతి, పందిరి వరలక్ష్మి, నూక ముత్యాలమ్మ, బచ్చు నీరజ, గాయం శ్రీదేవి, గుణగంటి విద్య, విజయశ్రీ, భూపతి లక్ష్మి, బుశిరెడ్డి రవీందర్ నాథ్ రెడ్డి, పులిజాల లక్ష్మీకళ, కొల్లూరు రత్నమాల, మంత్రాల పద్మ, గుంటూరు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# 206వ మంగళవారం సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

**కోదాడ, జూలై 21**



కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 206వ మంగళవారం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్ర ద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భం గా మహి ళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు గెల్లా రాజేంద్రప్రసాద్, నాగరాజు, లాస్యచరితతో పాటు నెలవారీ దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఆంజనేయ స్వామి కరు ణా కటాక్షంతో ప్రజలం దరూ సుఖసం తోషాలతో, సుభిక్షం గా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహ కులుడి. హను మంతరావు, వి.కృష్ణమూర్తి, కార్యదర్శి తిరుపతయ్య, శిరీష, బ్యాట రీచారి ఉమామహేశ్వరరావు, పెద్ది శేషు, ఆకుల పుల్లారావు, క్రాంతి, బి.ఎల్.ఎన్. రెడ్డి, బి.సత్యం, వి. రామారావు, కె. రవికుమార్, డాక్టర్ శ్రీకాంత్, పి. శ్రీనివాసరావు, రామకృష్ణ, పవన్, సతీష్, రంగా, శ్రీను, ప్రకాష్, లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి. రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జూలై 23న 'ఛలో కలెక్టరేట

**"ఛలో లోక్ భవన్' ఆందోళనలో అరెస్టులను ఖండించిన విద్యార్థి సంఘాలు**

**హైదరాబాద్, జూలై 21**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జూలై 23న రాష్ట్రవ్యాప్తంగా 'ఛలో కలెక్టరేట్' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు కాసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని తెలంగాణ ప్రభు త్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. స్కాలర్‌షి ప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నా రు. ఫీజుల వివాదాల పేరుతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల అసలు విద్యా ధ్రువపత్రాలను తమ వద్దే ఉంచుకోవ డాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దీనివల్ల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బకాయిలన్నీ విడుదల చేయడంతో పాటు విద్యార్థుల సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే 'ఛలో కలెక్టరేట్' కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వా మ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. అదే సమయంలో, హైదరాబాద్‌లో నిర్వహిం చిన 'ఛలో లోక్ భవన్' కార్యక్రమంలో విద్యార్థులను అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్ విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించా యి. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కొనసా గుతున్న విద్యార్థుల ఉద్యమానికి సంఘీభా వంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఖైరతాబాద్ సమీపంలో పోలీసు లు ర్యాలీని అడ్డుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని, ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు గాయపడినట్లు సంఘాలు ఆరోపించాయి. మీడియాతో మాట్లాడిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్కు సంఘీభావం ప్రకటించారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) విద్యారంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను వేగవంతం చేసిందని విమర్శించారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని పేర్కొన్నారు.



# ఐపీఎస్ శిక్షణార్థులకు సముద్ర భద్రతపై ప్రత్యేక శిక్షణ

**విశాఖపట్నం, జూలై 21**

హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్‌వీపీఎన్‌పీఏ) 78వ రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ (ఆర్‌ఆర్) బ్యాచ్‌కు చెందిన 22 మంది ఐపీఎస్ శిక్షణార్థులు ఆంధ్రప్రదేశ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీసు విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సముద్ర భద్రతా శిక్షణా మాడ్యూల్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ (ఎఫ్ఏసీ), కోస్టల్ సెక్యూరిటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి శిక్షణార్థులకు తీరప్రాంత నిఘా, సముద్ర సరిహద్దుల రక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు, భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్‌తో పాటు ఇతర భద్రతా సంస్థలతో సమన్వయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భారత సముద్ర భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీసు విభాగం పోషిస్తున్న కీలక పాత్రను ఆయన సమగ్రంగా వివరించారు. అలాగే సాంకేతిక ఆధారిత తీరప్రాంత నిఘా, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన సంసిద్ధత చర్యలపై కూడా శిక్షణార్థులకు వివరించారు.

# హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిగా మాధవ్ రాచయ్య సుల్ఫులే బాధ్యతలు





**హైదరాబాద్, జూలై 21**

సీనియర్ భారత విదేశాంగ సేవ (ఐఎఫ్ఎస్) అధికారి మాధవ్ రాచయ్య సుల్ఫులే హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి (రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్--ఆర్‌పీఓ) మరియు కార్యాల య అధిపతిగా జూలై 20 నుంచి బాధ్యతలు స్వీకరించారు. 2014 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన మాధవ్ రాచయ్య సుల్ఫులే, ఈ బాధ్యతలు చేపట్టే ముందు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని భారత రాయబార కార్యాలయంలో రాజకీయ (పొలిటికల్) మరియు కాన్సులర్ విభాగాల్లో ఫస్ట్ సెక్రటరీగా సేవలందించారు. విదేశాంగ వ్యవహారాలు, కాన్సులర్ సేవల నిర్వహణలో ఆయనకు విశేష అనుభవం ఉంది.

# మోడిఫైడ్ సైలెన్సర్లపై కొరడా

**రోడ్డు రోలర్‌తో 40 బుల్లెట్ సైలెన్సర్లు ధ్వంసం**

**కోదాడ, జూలై 21**

నిబంధనలకు విరుద్ధంగా బుల్లెట్ బైక్‌లకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చి అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనదారులపై కోదాడ పట్టణ, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో స్వాధీనం చేసుకున్న 40 మోడిఫైడ్ సైలెన్సర్లను మంగళవారం రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. కోదాడ పట్టణంలోని రంగ థియేటర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు మార్చి అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వాహనదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అధిక శబ్దాల వల్ల ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీ అమర్చిన ఒరిజినల్ సైలెన్సర్లనే ఉపయోగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, పెద్ద శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం సహించబోమని స్పష్టం చేశారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. పట్టణంలో ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.






# కరాటేలో గిన్నిస్ రికార్డు సాధించిన ఆలేటి సహదేవ్‌కు ఘన సన్మానం

**మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం**

**కోదాడ, జూలై 21**

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విశిష్ట ప్రతిభ కనబర్చి ప్రతిష్ఠాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ఆలేటి సహదేవ్‌ను కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఘనంగా సన్మానించింది. మంగళవారం పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో సంఘ అధ్యక్షుడు ఆలేటి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సహదేవ్‌కు పూలమాలలు, శాలువాతో ఘన సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో గిన్నిస్ రికార్డు సాధించి కోదాడ ప్రాంతానికే కాకుండా నాయి బ్రాహ్మణ సమాజానికి కూడా ఆలేటి సహదేవ్ గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు, రికార్డులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఆలేటి గోపి, సంఘ పెద్దలు సురభి నరసయ్య, తాడేపల్లి గోవిందరావు, పాలూరు సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, మాధవరపు సీతారాములు, ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల్ల శ్రీహరి, వినకొల్లు శ్రీను, సన్నాయిల వీరబాబు, పిన్నెల్లి మురళితో పాటు నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గుడిపాటికి దాశరథి అవార్డు ప్రకటించడం హర్షణీయం

**సూర్యాపేట ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం**

**సూర్యాపేట, జూలై 21**



ప్రముఖ రచయిత, కవి, సీనియర్ జర్నలిస్టు, పాలపిట్ట సాహిత్య పత్రిక సంపాదకుడు గుడిపాటికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక దాశరథి సాహిత్య అవార్డు ప్రకటించడం పట్ల సూర్యాపేటకు చెందిన సాహితీవేత్తలు, రచయితలు, కవులు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేసి గుడిపాటికి అభినందనలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా కవిత్వం, కథ, వ్యాసం, విమర్శ, సంపాదకత్వం వంటి వివిధ సాహిత్య ప్రక్రియల్లో గుడిపాటి విశిష్ట సేవలు అందిస్తూ తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేశారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా పాలపిట్ట సాహిత్య పత్రిక ద్వారా అనేక మంది యువ రచయితలు, కవులకు ప్రోత్సాహం అందించి సాహిత్య రంగానికి కొత్త తరాన్ని పరిచయం చేయడంలో ఆయన విశేష పాత్ర పోషించారని కొనియాడారు. సూర్యాపేటలో జన్మించి, ఇక్కడే పెరిగిన గుడిపాటి రాష్ట్రస్థాయిలో ఈ అరుదైన గౌరవాన్ని అందుకోవడం జిల్లాకు, పట్టణానికి గర్వకారణమని తెలిపారు. తెలంగాణ సాహిత్య వారసత్వాన్ని, దాశరథి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే రచయితగా గుడిపాటి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పాలపిట్ట సాహిత్య పత్రిక ద్వారా యువ సాహితీవేత్తలకు మరింత ప్రోత్సాహం అందిస్తూ తెలుగు సాహిత్యాభివృద్ధికి తన సేవలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. గుడిపాటికి దాశరథి అవార్డు లభించడం సాహిత్య సేవలకు లభించిన సముచిత గుర్తింపుగా అభివర్ణించారు.

## యువతలో పెరుగుతున్న పక్షవాతం కేసులు..

**ఆలస్యంగా ఆసుపత్రికి వస్తే కోలుకునే అవకాశాలు తగ్గుతాయి**

హైదరాబాద్, జూలై 21

ప్రపంచవ్యాప్తంగా నరాల సంబంధిత వ్యాధులు (న్యూరోలాజికల్ డిజార్డర్స్) వైకల్యాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని, భారతదేశంలో ముఖ్యంగా యువతలో పక్షవాతం (స్ట్రోక్) కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని కేర్ ఆసుపత్రుల న్యూరాలజీ నిపుణులు ప్రపంచ మెదడు దినోత్సవం (ఔశీతీశ్రీస దీతీఖఱఅ ఖఱఎ) సందర్భంగా హెచ్చరించారు. జీవనశైలి సంబంధిత వ్యాధులు, చికిత్స కోసం ఆలస్యంగా ఆసుపత్రికి చేరుకోవడం వల్ల పరిస్థితి మరింత తీవ్రమవుతోందని తెలిపారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 12.5 లక్షల కొత్త స్ట్రోక్ కేసులు నమోదవుతున్నాయని, అయితే చాలా మంది రోగులు పక్షవాతం లేదా తీవ్రమైన నరాల నష్టం సంభవించిన తర్వాతే అత్యాధునిక ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని వైద్యులు పేర్కొన్నారు. దీంతో చికిత్స ఫలితాలు తగ్గిపోతున్నాయని, కోలుకునే అవకాశాలు కూడా క్షీణిస్తున్నాయని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభాలో 340 కోట్లకు పైగా మంది, అంటే మొత్తం జనాభాలో 40 శాతానికి పైగా ప్రజలు మెదడు, వెన్నుపాము, నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రతి ఏడాది 1.1 కోట్లకు పైగా మరణాలకు ఈ నరాల సంబంధిత వ్యాధులే కారణమవుతున్నాయని, ఇవి ప్రపంచంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న ప్రజారోగ్య సమస్యలలో ఒకటిగా మారాయని తెలిపారు. స్ట్రోక్ వచ్చిన తర్వాత తొలి లిలి4.5 గంటలను "గోల్డెన్ విండో"లిలిగా పరిగణిస్తారని, ఈ సమయంలో వెంటనే వైద్యం అందితే శాశ్వత వైకల్యాన్ని నివారించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని న్యూరాలజిస్టులు తెలిపారు. శరీరంలోని ఒక వైపు అకస్మాత్తుగా బలహీనత రావడం, మాట తడబడటం, చూపు మందగించడం లేదా కోల్పోవడం, తీవ్రమైన తలనొప్పి, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా నరాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు తెలిపారు. గుండె ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యం ఇస్తామో, అదే స్థాయిలో మెదడు ఆరోగ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల్లో అవగాహన పెంచడం, న్యూరాలజీ వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం కాలానుగుణ అవసరమని కేర్ ఆసుపత్రుల వైద్యులు పిలుపునిచ్చారు.

## గోల్కొండ బోనాల ట్రాఫిక్ నిర్వహణకు తొలిసారిగా డ్రోన్ల వినియోగం

హైదరాబాద్, జూలై 21

గోల్కొండ కోటలో జరుగుతున్న బోనాల ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తొలిసారిగా డ్రోన్ సర్వైలెన్స్‌ను వినియోగిస్తున్నారు. ఈ ఉత్సవాలు ఆగస్టు 13 వరకు కొనసాగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా ట్రాఫిక్ నిలిచిపోయిన పరిస్థితులు తలెత్తితే వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు, భద్రతను మరింత మెరుగుపరచేందుకు పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదేశాల మేరకు విస్తృత ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) డి. జోయెల్ డేవిస్ ఐపీఎస్ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణ, మార్గమళ్లింపులు, పార్కింగ్ నిర్వహణను డ్రోన్ల సహాయంతో రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణ

హైదరాబాద్, జూలై 21

బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సతీమణి గీతా రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సతీమణి కావ్యా రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ చైర్మన్ సాయిబాబా ఆధ్వర్యంలో ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక యంత్రాంగం నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, క్యూలైన్ల నిర్వహణతో పాటు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేసింది.



జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ట్రాఫిక్ డీసీపీ కాజల్ సింగ్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈఓ) వినోద్ రెడ్డి, విద్యుత్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, వైద్య, రెవెన్యూ, దేవాదాయ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ మహోత్సవంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రౌడీ షీటర్‌పై పీడీ చట్టం ప్రయోగించిన హైదరాబాద్ పోలీసులు

హైదరాబాద్, జూలై 21

ప్రజా శాంతి భద్రతలకు ముప్పుగా మారిన చిలకలగూడకు చెందిన రౌడీ షీటర్ బొజ్జ భగ్యరాజ్‌పై హైదరాబాద్ పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టాన్ని అమలు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, భగ్యరాజ్‌పై హైదరాబాద్, మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ల పరిధిలో హత్యాయత్నం, అల్లర్లు, తీవ్ర గాయాలు చేయడం, బెదిరింపులు, పోక్సో చట్టం కింద కేసులు సహా మొత్తం 15 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. గతంలో పీడీ చట్టం కింద నిర్బంధానికి గురైనప్పటికీ, బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా నేర కార్యకలాపాలను కొనసాగించడంతో మరోసారి పీడీ చట్టాన్ని అమలు చేసినట్లు తెలిపారు. నిందితుడి నిరంతర నేర ప్రవృత్తి, బెయిల్ నిబంధనలను, బైండ్ ఓవర్ ఒప్పందాలను పదేపదే ఉల్లంఘించడం, ప్రజా శాంతికి ముప్పుగా మారడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ, ఆయన బృందం పీడీ ప్రతిపాదనలను సిద్ధం చేయగా, ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ (సికింద్రాబాద్ జోన్) జె. నర్సయ్య ఆదేశాల మేరకు చిలకలగూడ పోలీసులు నిర్బంధ ఉత్తర్వులను అమలు చేశారు.

## రౌడీ షీటర్‌పై పీడీ చట్టం ప్రయోగించిన హైదరాబాద్ పోలీసులు

హైదరాబాద్, జూలై 21

: ప్రజా శాంతి భద్రతలకు ముప్పుగా మారిన చిలకలగూడకు చెందిన రౌడీ షీటర్ బొజ్జ భగ్యరాజ్‌పై హైదరాబాద్ పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టాన్ని అమలు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, భగ్యరాజ్‌పై హైదరాబాద్, మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ల పరిధిలో హత్యాయత్నం, అల్లర్లు, తీవ్ర గాయాలు చేయడం, బెదిరింపులు, పోక్సో చట్టం కింద కేసులు సహా మొత్తం 15 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. గతంలో పీడీ చట్టం కింద నిర్బంధానికి గురైనప్పటికీ, బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా నేర కార్యకలాపాలను కొనసాగించడంతో మరోసారి పీడీ చట్టాన్ని అమలు చేసినట్లు తెలిపారు. నిందితుడి నిరంతర నేర ప్రవృత్తి, బెయిల్ నిబంధనలను, బైండ్ ఓవర్ ఒప్పందాలను పదేపదే ఉల్లంఘించడం, ప్రజా శాంతికి ముప్పుగా మారడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. చిలకల గూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ, ఆయన బృందం పీడీ ప్రతిపాదనలను సిద్ధం చేయగా, ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ (సికింద్రాబాద్ జోన్) జె. నర్సయ్య ఆదేశాల మేరకు చిలకలగూడ పోలీసులు నిర్బంధ ఉత్తర్వులను అమలు చేశారు.

### విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి టీఎస్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ హాజరు

హైదరాబాద్, జూలై 21

తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (టీఎస్‌హెచ్‌ఆర్‌సీ) చైర్‌పర్సన్ జస్టిస్ షమీమ్ అక్తర్ జూలై 22న మాదాపూర్‌లోని వైష్ణవి గ్రూప్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న వైజాఆర్‌పీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వైష్ణవి గ్రూప్ ఆధ్వర్యంలోని వైజాఆర్‌పీ ఫౌండేషన్ ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్‌లను అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ జె. పూర్ణచంద్రరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎం. జగదీశ్వర్ గౌరవ అతిథులుగా హాజరవుతారు. వైష్ణవి గ్రూప్, వైజాఆర్‌పీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యెలిశాల రవి ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

### వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

హైదరాబాద్, జూలై 21

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో దబీర్‌పురా పోలీసులు 55 ఏళ్ల అలవాటుపడిన నేరస్థుడిని మంగళవారం అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి చోరీకి గురైన రెండు హోండా యాక్టివా స్కూటర్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు దాసరి శ్యామ్ అలియాస్ నర్సింగ్ హోట ల్‌లో పనిచేస్తూ, దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీటర్‌గా నమోదై ఉన్నాడు. విచారణలో తానే ఈ రెండు వాహనాలను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. స్వాధీనం చేసుకున్న స్కూటర్లలో ఒకటి దబీర్‌పురా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు, మరొకటి నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించినదిగా గుర్తించారు. నిందితుడిపై హైదరాబాద్, నల్గొండ జిల్లాల్లో వాహనాల చోరీలకు సంబంధించిన మొత్తం 10కు పైగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, ఇతర అస్తి నేరాల్లో అతని ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును దబీర్‌పురా ఎస్ఐ ఎస్. కీర్తి తన బృందంతో కలిసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తును ఇన్‌స్పెక్టర్ పి. ఉపేందర్, మలక్‌పేట్ ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, చార్మినార్ అదనపు డీసీపీ కె. ఎం.డి. మజీద్ పర్యవేక్షిస్తున్నారు.

### ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉంది

**గాయపడిన నిరసనకారులను పరామర్శించిన ఎంపీ వంశీ**

న్యూఢిల్లీ, జూలై 21

జంతర్‌మంతర్ వద్ద సోమవారం జరిగిన నిరసన కార్యక్రమంలో గాయపడిన వారిని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గాయపడి న నిరసనకారులతో పాటు వైద్యులతో మాట్లాడిన అనంతరం వంశీకృష్ణ మాట్లా డుతూ, శాంతియు తంగా నిరసన తెలుపు తున్న మహిళలు, విద్యార్థులపై కూడా లాఠీచార్జి చేయడం, బాష్పవాయు గోళాలను ప్రయోగించడం ఏమాత్రం సమ ర్థనీయం కాదన్నారు. "ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉంది. ప్రజాస్వామ్య హక్కులను పోలీసులు అణిచివేయకూడదు" అని ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఎంపీ, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలు తదితర అంశాలపై నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు తీసుకున్న చర్యలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వంశీకృష్ణ ఆసుపత్రి సందర్శన ప్రాధాన్యత సంతరించుకుంది.

### హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల్లో జాప్యంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, జూలై 21

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనులు మందగమనంలో సాగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్‌లో అమలవుతున్న ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి పది రోజులకు ఒకసారి నివేదికలను సమర్పించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా జాప్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ముఖ్యమంత్రి, అవసరమైతే సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించడంలో జరిగిన ఆలస్యంపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.

## తహసీల్దార్ కార్యాలయంలో మారని అధికారుల తీరుపై

# అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువు

**కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్న దరఖాస్తులు**

**విద్యార్థులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

సూర్యాపేట, జూలై 21

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యపూరిత వ్యవహారం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం "సూర్యాపేట తహసీల్దార్ ఆఫీసులో గందరగోళం" అనే శీర్షికతో విద్యార్థులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. పై అధికారుల దృష్టికి విషయం వెళ్లినప్పటికీ స్థానిక కార్యాలయంలో పనితీరు మాత్రం దున్నపోతుపై వర్షం పడ్డట్టుగానే కొనసాగుతోందని ప్రజలు వాపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆదాయ (ఇన్‌కమ్), కుల (క్యాస్ట్), ఈడబ్ల్యూఎస్, ఓబీసీ తదితర ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, ఉద్యోగార్థులు, సాధారణ ప్రజలు ప్రతిరోజూ గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అప్రూవల్ కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ దరఖాస్తులు, స్కాలర్‌షిప్‌లు తదితర పనులు ఆలస్యమవు తున్నాయని బాధితులు చెబుతున్నారు. ఇటీవల వివాహం చేసుకున్న అనేక మంది తమ తల్లిదండ్రుల రేషన్ కార్డుల నుంచి పేర్లు తొలగించి, కొత్త కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. జీపీఓ, ఆర్ఐల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తై నెలరోజులు గడుస్తున్నా, సంబంధిత ఫైళ్లను జిల్లా పౌర సరఫరాల అధికారికి (సివిల్ సప్లైస్) పంపే ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదని వారు ఆరోపిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ టేబుల్‌పై దాదాపు 20 రోజులుగా ఫైళ్లు పేరుకుపోయి ఉన్నాయని, ప్రతిరోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పనులన్నీ వదిలి గత 20 రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని, అధికారులను పలుమార్లు వేడుకున్నా తమ గోడును పట్టించు కోవడం లేదని బాధితులు కన్నీటి పర్యంత మవుతున్నారు. ఈ విషయమై అధికారులను ప్రశ్నిస్తే, "ఎన్నికల డ్యూటీల్లో ఉన్నారు. వారు వచ్చిన తర్వాతే పని చే స్తాం" అనే సమాధానం చెబుతూ కాలయా పన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, అలాంటి చర్యలు కనిపించడం లేదని వారు అంటున్నారు. ఈ జాప్యం కారణంగా ఇప్పటికే కొంతమంది ఒక నెల రేషన్ బియ్యాన్ని కోల్పోయారని, ఇదే పరిస్థితి కొనసాగితే మరో నెల కోటా కూడా కోల్పోయే ప్రమాదం ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి పదేపదే రావడానికి ప్రయాణ ఖర్చులు, కూలి నష్టం, సమయం వృథా అవుతున్నాయని సామాన్య ప్రజలు వాపోతున్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఆశావహులు, సామాన్య ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రేమకు బ్రేకా?

## అనుపమ పరమేశ్వరన్



మలయాళ నటి అనుపమ పరమేశ్వరన్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తమిళ నటుడు ధ్రువ్ విక్రమ్‌తో ఆమె ప్రేమలో ఉన్నారనే ప్రచారం గతంలో జరిగింది. ఇప్పుడు ఇద్దరూ విడిపోయారంటూ కోలీవుడ్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనుపమ, ధ్రువ్ విక్రమ్ కలిసి నటించిన 'బైసన్' చిత్రం తర్వాత ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగిందని, కొంతకాలంగా ప్రేమలో ఉన్నారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ విషయంపై ఇద్దరూ ఎప్పుడూ అధికారి కంగా స్పందించలేదు. ఇటీవల అనుపమ తన సామాజిక మాధ్యమ ఖాతాలో చేసిన కొన్ని పోస్టులు, అలాగే ధ్రువ్ విక్రమ్‌ను అనుసరించే వారి జాబితా నుంచి తొలగించినట్లు ప్రచారం జరగడంతో విడిపోయారనే వార్తలకు మరింత ఊతమిచ్చింది. ఇటీవలే వీరిద్దరూ త్వరలో వివాహం చేసుకోనున్నారనే ఊహాగానాలు వినిపించిన నేపథ్యంలో ఈ కొత్త ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతేకాకుండా, చెన్నైలోని ఓ హోటల్‌లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ తర్వాత అనుపమ ధ్రువ్‌తో సంబంధాలను పూర్తిగా ముగించిందంటూ సామాజిక మాధ్యమాల్లో పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు. ఇటీవల అనుపమ తన సామాజిక మాధ్యమ వేదికగా "ఇకపై ఎవరి అనుమతి అవసరం లేదు... ఎలాంటి భయం లేదు" అనే భావం వ్యక్తమయ్యే పోస్టును పంచుకోవడం కూడా ఈ ప్రచారానికి కారణమైంది. అయితే ఆ పోస్టు వ్యక్తిగత జీవితానికే సంబంధించినదా, లేక వేరే సందర్భంలో చేసినదా అన్న విషయంపై స్పష్టత లేదు. ప్రస్తుతం అనుపమ పరమేశ్వరన్ గానీ, ధ్రువ్ విక్రమ్ గానీ ఈ ప్రచారంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# నాగార్జున సూచనలు

**అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన 'లెనిన్' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో నటుడు నాగార్జున చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. సినిమా విజయంపై ఆనందం వ్యక్తం చేసిన ఆయన, విడుదల తేదీలు తరచూ మారడం, నిర్మాణానంతర పనులు ఆలస్యం కావడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. అఖిల్ ఈ విజయాన్ని ఎంతోకాలంగా ఎదురుచూశాడని నాగార్జున తెలిపారు. అభిమానుల స్పందన, థియేటర్లలో వినిపించే హర్షధ్వానాలు చూసి ఎంతో సంతోషంగా ఉ ందన్నారు. తమ కుటుంబానికి ఇది ప్రత్యేకమైన విజయమని పేర్కొన్నారు.**

పంపిణీదారులు, ప్రదర్శనశాలల యజమానుల నుంచి అదనపు ప్రదర్శనల కోసం ఫోన్లు రావడం మరింత ఆనందాన్ని కలిగించిందన్నారు. సమీక్షల కంటే ప్రేక్షకుల ఆదరణే తమకు ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా చిత్ర రచయిత సత్యానంద్, గేయరచయిత రామజోగయ్య శాస్త్రి, నిర్మాణానంతర పనుల్లో పాల్గొన్న సాంకేతిక బృందానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సినిమా విజయానికి ప్రతి ఒక్కరి కృషి కారణమైందని కొనియాడారు. సినిమాల విడుదల తేదీల విషయంలో పరిశ్రమ మరింత ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని నాగార్జున సూచించారు. విదేశీ చిత్రాలకు ఏడాది ముందుగానే విడుదల తేదీ ప్రకటించి, అదే రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని గుర్తుచేశారు. కానీ మన వద్ద మాత్రం విడుదల తేదీ ప్రకటించిన తర్వాత కూడా నిర్మాణానంతర పనులు పూర్తికాక వాయిదాలు పడుతున్నాయని అన్నారు. 'లెనిన్' చిత్రాన్ని కూడా ముందుగా జూన్ 26న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణానంతర పనులు ఆలస్యం కావడంతో రెండు వారాలు వాయిదా వేయాల్సి వచ్చిందని వివరించారు. నిర్మాణానంతర పనులకు తగిన సమయం కేటాయిస్తే చిత్ర నాణ్యత మరింత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చివరి నిమిషం వరకు మార్పులు చేయడం వల్ల సాంకేతిక బృందంపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. దర్శకులు, నిర్మాతలు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 'నిన్నే పెళ్లాడతా, 'అన్నమయ్య' వంటి చిత్రాల తుది ప్రతులు నెల రోజుల ముందే సిద్ధమయ్యేవని నాగార్జున గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదని అన్నారు.






# ఎన్టీఆర్ సరసన కియారా?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన భావచిత్రం సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా, ఇప్పుడు కథానాయిక ఎంపికపై సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని కథానాయిక పాత్ర కోసం బాలీవుడ్ నటి కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న యాక్షన్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో ఎన్టీఆర్ శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారని, కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా అద్వానీ సరిపోతారని చిత్రబృందం భావిస్తున్నట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్--2' చిత్రంలో కలిసి నటించారు. అయితే ఆ చిత్రంలో వీరిద్దరి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. దీంతో 'గాడ్ ఆఫ్ వార్'లో కియారా కథానాయికగా ఎంపికైతే తొలిసారిగా ఎన్టీఆర్ సరసన పూర్తి స్థాయి జోడీగా కనిపించే అవకాశం ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. కియారా అద్వానీ నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీనిపై కొందరు అభిమానులు సామాజిక మాధ్యమాల్లో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నప్పటికీ, వాటికి ఎలాంటి అధికారిక ఆధారాలు లేవు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న 'డ్రాగన్' చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఆ చిత్రం పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలోని 'గాడ్ ఆఫ్ వార్' చిత్రాన్ని ప్రారంభించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# కొత్త రంగంలో సాక్షి



దక్షిణాది సినీ నటి సాక్షి అగర్వాల్ తన జీవితంలో మరో కీలక అడుగు వేశారు. నటిగా గుర్తింపు పొందిన ఆమె ఇప్పుడు వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి తన చిరకాల కలను సాకారం చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 'ఓకూ' పేరుతో ప్రీమియం పోషకాహార ఉత్పత్తుల సంస్థను అధికారికంగా ప్రారంభించారు. కొత్త సంస్థ ప్రారంభం సందర్భంగా సాక్షి అగర్వాల్ భావోద్వేగంగా స్పందించారు. ఈ సంస్థ కోసం గత ఐదేళ్లుగా నిరంతరం పరిశోధనలు నిర్వహిస్తూ, ఉత్పత్తుల నాణ్యత, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అత్యుత్తమ నాణ్యత కలిగిన పోషకాహార ఉత్పత్తులను అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ప్రతి ఉత్పత్తి విషయంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో పనిచేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో అనేక పోషకాహార ఉత్పత్తులకు సినీ ప్రముఖులు ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్నారని, అయితే తాను స్థాపించిన సంస్థకు తానే ప్రచారకర్తగా ఉండటం గర్వంగా ఉందని పేర్కొన్నారు. సినిమా చిత్రీకరణలతో పాటు ఫిట్‌నెస్‌పై దృష్టి సారిస్తూ ఈ సంస్థను నిర్మించానని, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా కలగన్న స్వప్నం ఇప్పుడు నెరవేరిందని, ప్రజలకు నమ్మకమైన పోషకాహార ఉత్పత్తులను అందించే సంస్థగా 'ఓకూ'ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సాక్షి అగర్వాల్ చెప్పారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# సుకుమార్ సెంటిమెంట్ మారుతుందా?

**దర్శకుడు సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. 'రంగస్థలం' ఘన విజయం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం కథ సిద్ధమైనట్లు సమాచారం ఉ ండగా, కథానాయిక ఎంపికపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. సుకుమార్ తన కెరీర్‌లో 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు దాదాపు ప్రతి చిత్రంలో కొత్త కథానాయికకు అవకాశం ఇచ్చారు.**

ఒకసారి తనతో పనిచేసిన కథానాయికను వెంటనే మరో చిత్రంలో పునరావృతం చేయకపోవడం ఆయన సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ చిత్రం కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే అవకాశమున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో కథానాయిక పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లను పరిశీలించినప్పటికీ రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో సుకుమార్‌తో కలిసి పనిచేసిన రష్మిక మంచి గుర్తింపు పొందడంతో మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ చిత్రంలోనూ జోడీగా కనిపించలేదు. దీంతో ఈ కొత్త జోడీ ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉండటంతో పాటు దేశవ్యాప్తంగా మంచి ఆదరణను సొంతం చేసుకున్నారు. ఆమె క్రేజ్ ఈ చిత్రానికి అన్ని భాషల్లోనూ వ్యాపారపరంగా ఉపయోగపడుతుందనే అభిప్రాయం నిర్మాతల్లో ఉన్నట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ రష్మికనే కథానాయికగా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే కథానాయికను వరుసగా రెండు చిత్రాల్లో ఎంపిక చేసిన దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. కథానాయిక ఎంపికపై పూర్తి స్పష్టత రావాలంటే చిత్రబృందం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467